MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక








ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 25 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## కలెక్టర్ల పనితీరు నిరంతరం

# సమీక్షిస్తాం

### ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

### 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఏప్రిల్‌లో నోటిఫికేషన్

### జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో సీఎం చంద్రబాబు





**(అంకుశం, అమరావతి, మార్చి 25)**

ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువుగా ఉంటుంది, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను - మిగతా2లో

## జనగణనలో కులగణన చేపట్టాల్సిందే!

### దేశ వ్యాప్తంగా కులగణనపై చర్చ జరుగుతుంటే ఏపీలో మాత్రం ఈ చర్చ లేకపోవడం బాధాకరం

### చేతి వృత్తి దారుల సమాఖ్య సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




**(అంకుశం, అమరావతి, మార్చి 25):**

బీసీల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పదేపదే చెప్పుకునే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో జనగణనలో కులగణనను చేపట్టాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని దాసరి భవన్‌లో రాష్ట్రంలో కుల జన గణనలో%–%కులగణనను చేపట్టాలని డిమాండ్ చేస్తూ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో 77 ఏళ్ల పరిపాలనలో నేటికీ దేశాభివృద్ధి - మిగతా2లో

## కూటమి పాలనలో రైతుల గోడు అరణ్యరోదన

- గిట్టుబాటు రేటు దక్కక అల్లాడుతున్న రైతాంగం
- తెలుగుదేశం ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇదే పరిస్థితి
- మీడియా సమావేశంలో బొత్స సత్యనారాయణ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే కూటమి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు - మిగతా3లో

## వివేకా హత్య కేసును అవినాశ్ రెడ్డి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు



- అవినాష్ కుట్రను బయటపెట్టిన ఏపీ సర్కార్
- సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్
- రాంసింగ్, సునీత, ఆమె భర్తను ఇరికించే ప్రయత్నం చేశారన్న ఏపీ ప్రభుత్వం
- తనను అవినాశ్ బెదరించారని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రాజు అంగీకరించారని వెల్లడి
- రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజీ రామకృష్ణారెడ్డి కేసు మొత్తాన్ని నడిపించారన్న ప్రభుత్వం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారని ఏపీ ప్రభుత్వం తెలిపింది. దీనిపై సుప్రీం కోర్టులో అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఎంపీ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలోనే సీబీఐ అధికారి రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై కేసు నమోదు చేశారని అందులో పేర్కొంది. వైఎస్ వివేకా హత్య కేసును ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసేందుకు కుట్ర జరిగిందని ఏపీ సర్కార్ వివరించింది. సుప్రీంలో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించింది. రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై వివేకా పీఏ కృష్ణారెడ్డి దాఖలు చేసిన కేసులో అదనపు డాక్యుమెంట్లను - మిగతా3లో

## పీఠాధిపతులను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 25**



పాలిమారు మఠం పీఠాధిపతి విద్యాదీశ తీర్థ స్వామిజీ, భీమనకట్టె మఠం పీఠాధిపతి రఘువరేంద్ర తీర్థ స్వామిజీలను తిరుమలలోని వ్యాసరాజ మఠంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మవ్యాప్తికి టీటీడీ చేపడుతున్న కార్యక్రమాలు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆదేశాలతో దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చైర్మన్ స్వామీజీలకు వివరించారు. భక్తులు సంతృప్తిగా తిరుమల యాత్రను పూర్తి చేసుకునేలా టీటీడీ పని చేయాలని పీఠాధిపతులు చైర్మన్ కు సూచించారు. శ్రీవారి అనుగ్రహంతో టీటీడీ తలపెట్టే అన్ని కార్యక్రమాలు సఫలీకృతం కావాలని స్వామీజీలు ఆశీస్సులు అందజేశారు. అనంతరం చైర్మన్ ను స్వామీజీలు పట్టు శాలువతో సన్మానించి, మహా భారతం గ్రంథాన్ని బహుకరించి ఆశీర్వదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# కలెక్టర్ల పనితీరు నిరంతరం సమీక్షిస్తాం






-మొదటిపేజీ తరువాయి

2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నా క్యాంటీన్‌లను సందర్శించాలి. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం.

గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022%-%23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763 రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేసవిలో ఇబ్బందులు లేకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటికే 9,044 నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. మరో 15 రోజుల్లో మరో 12,138 తొట్టెల ఏర్పాటు పూర్తిచేయాలి. ఇందుకు కలెక్టర్లు చొరవ చూపాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# కూటమి పాలనలో రైతుల గోడు అరణ్యరోదన

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని, లేనిపక్షంగా వైయస్‌ఆర్‌సీపీ నుంచి రైతు పోరును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా రైతులకు కడగండ్లు తప్పడం లేదు. కరువు, లేదంటే అతివష్టి, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి పరిణామాలను రైతులు చవిచూస్తున్నారు. దీనికి తగట్టుగా మొదటి నుంచి చంద్రబాబుకు వ్యవసాయం అంటే చిన్నచూపు, వ్యవసాయం దండుగ అన్న భావనే ఉంది. దానికి అద్దం పట్టేలా తాజాగా రాష్ట్రంలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు చేస్తున్నారు. కొనేవారు లేక మిర్చి యార్డుల్లో లక్షల బస్తాల మిర్చీ నిల్వలు పెరుకుపోతున్నాయి. ఇటీవల వైయస్ జగన్ గుంటూరు మిర్చి మార్కెట్‌ను సందర్శించి, వారికి అండగా మాట్లాడారు. వెంటనే సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్రం ద్వారా కొనుగోళ్ళు చేయిస్తానని ప్రకటించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క బస్తా అయినా కొనుగోలు చేశారా? కూటమి ప్రభుత్వ నిర్వాకంకు విసిగిపోయిన మిర్చి రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. రాయలసీమలో ఈదురుగాలులతో అరటిపంట దెబ్బతిన్నది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కరోనా సమయంలోనూ అరటి పంటకు రేటు లేకపోతే సీఎంగా వైయస్ జగన్ గారు ప్రభుత్వం తరుపున అరటిని పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలకు పంపి మార్కెట్ కల్పించారు. కానీ చంద్రబాబుకు మాత్రం అరటి రైతుల గోడు కనిపించడం లేదు. వారిని ఆదుకోవాలనే కనీస ఆలోచనే లేదు.



ఉత్తరాంధ్రలో చెరకు రైతులు రేటు లేక చివరికి తమ పంటను తామే తగలబెట్టుకుంటుంటే, కూటమి ప్రభుత్వం నిద్రపోతోంది. రైతు కన్నీరు, కష్టాలను పట్టించుకునే తీరిక లేదు. ఉత్తరాంధ్రలోని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటికే 89,000 టన్నులు చెరకు క్రష్ చేసినా ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లింపులు చేయలేదు. పాత బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. రైతులకు కోట్లాధి రూపాయల బకాయిలు పడింది. చెరకు రైతుల పట్ల తక్షణం స్పందించాల్సిన ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. అలాగే టమాట, పొగాకు రైతులు కూడా రేటు లేక నష్టపోతున్నారు. వైయస్‌ఆర్‌సీపీ హయాంలో రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. మార్కెట్ ఇంట్రవెన్షన్‌తో మద్దతు ధరకు కొనుగోళ్ళు చేశాం. ప్రకతి వైపరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలబడ్డాం. ఇటువంటి ఏ ఒక్క చర్య కూడా కూటమి ప్రభుత్వం నుంచి కనిపిచడం లేదు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ పాల్గొన్నారు

# వివేకా హత్య కేసును అవినాశ్ రెడ్డి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌లో ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సునీతా, నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలను కూడా కుట్రకోణంలో భాగంగా ఈ కేసులో ఇరికించాలని చూశారని పేర్కొంది. రాంసింగ్‌పై కేసు పెట్టినప్పుడు ఉన్న ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి.రాజు ప్రొఫెషనల్‌గా కేసును విచారించలేదని తెలిపింది. తనను అవినాష్ రెడ్డి బెదిరించినట్లు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి. రాజు అంగీకరించినట్లు పిటీషన్‌లో ఏపీ ప్రభుత్వం చెప్పింది. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజి. రామకృష్ణారెడ్డిలే ప్రధాన పాత్రదారులని.. వారిద్దరే ఈ కేసు మొత్తాన్ని నడిపించారని సర్కార్ తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, సాక్ష్యులను విచారించినట్లు దొంగ వాంగ్మూలాలు పుట్టించడం, చార్జిషీటు దాఖలు చేయడం ... ఇలా ప్రతి ఒక్కటీ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏ ఎస్ ఐ జి. రామకృష్ణారెడ్డిలే చేశారని పిటిషన్‌లో తెలిపింది. ఎంవీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కదానికీ సరైన ఆధారాలను చూపలేకపోయారని.. అసలు ఎంవీ కృష్ణారెడ్డిని రాంసింగ్ ఎప్పుడూ విచారించలేదని చెప్పింది. తనను రాంసింగ్ హింసించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి వైఎస్ అవినాష్, ఆయన కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ తీసుకున్నారని ఎంవీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కటీ నిజం లేదని వెల్లడించింది. సాక్ష్యులను విచారించకుండానే విచారించినట్లు



చార్జిషీటును తయారు చేశారని తెలిపింది. ఏఎస్ఐజి రామకృష్ణారెడ్డి నివాసంలోనే తతంగం అంతా పూర్తి చేశారని.. కేవలం 12 రోజుల్లోనే కట్టు కథలన్నీ అల్లి రాంసింగ్, సునీత, నర్రెడ్డి పైన కేసు నమోదు చేశారని పిటిషన్‌లో తెలిపింది.

తన ఫిర్యాదుకు మద్దతునిచ్చే ఏ ఒక్క ఆధారాన్నీ ఎంవీ కృష్ణారెడ్డి సమర్పించలేకపోయారని పేర్కొంది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి. రాజు అసలు ఎక్కడికీ వెళ్లకుండానే రిపోర్టు తయారు చేశారని.. అదంతా ఈ ఇద్దరు పోలీసు అధికారులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, జి.రామకృష్ణారెడ్డిలే చూసుకున్నారని చెప్పింది. సాక్ష్యులు చాలా మంది తాము అసలు స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విచారణలో తెలిపారని వెల్లడించింది. కేసు డైరీలోని పత్రాలపై సంతకం చేయడానికి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి.రాజు నిరాకరించినప్పుడు ఆయనను ఏఎస్ ఐ రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ అదనపు ఎస్పీ రాజేశ్వరరెడ్డిలు అప్పటి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇంటికి తీసుకెళ్లారని.. అక్కడ అవినాష్ రెడ్డి తమ సూచనలు పాటించకపోతే తీవ్ర పరిణామలు ఉంటాయని ఐవో జి. రాజును బెదిరించినట్లు పేర్కొంది. రిటైర్డ్ పోలీసు అధికారులతో కుమ్మక్కై అవినాష్ రెడ్డి ఆయనను ఆయన సహచరులను వివేకా హత్య కేసు నుంచి విముక్తి పొందేందుకు పన్నిన కుట్ర అని స్పష్టంగా అర్థం అవుతుందని అదనపు అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌లో ఈ కేసు డిటైల్స్‌ను నమోదు చేయకూడదని కూడా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజి. రామకృష్ణారెడ్డిలు బెదిరించినట్లు జి. రాజు అంగీకరించారు. 15.12.2023, 17.12.2023న వెంకట కృష్ణారెడ్డిని ఇనస్పెక్టర్ జి.రాజు విచారించనే లేదని... అసలు వెంకట కృష్ణా రెడ్డి పోలీసు స్టేషన్‌కే రాలేదని... సీసీ టీవిలో చాలా స్పష్టంగా తెలుస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. వివేకా పీఏ వెంకట కృష్ణారెడ్డిని రాంసింగ్ విచారించలేదనడానికి సీసీటీవీ పుటేజ్‌లతో పాటు పలు సాక్ష్యాలను ఏపీ ప్రభుత్వం బయటపెట్టింది. వెంకట కృష్ణారెడ్డి చెప్పినవన్నీ కట్టుకథలేనని కొత్త ఐవో బి.మురళి స్పష్టం చేశారు.

## జనగణనలో కులగణన చేపట్టాల్సిందే!

-మొదటిపేజీ తరువాయి

ఫలాలు అనగారిన వర్గాలకు, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలకు చేరలేదన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతూ, ఒక్క ప్రభుత్వ రంగాన్ని కూడా స్థాపించకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేసి దోపిడీ చేసేందుకు అనుమతి ఇచ్చారని ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా నేడు కులగణనపై చర్చ జరుగుతుంటే ఏపీలో మాత్రం ఈ చర్చ లేకపోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ, ఉత్పత్తి సేవా రంగాల్లో దేశానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులకు న్యాయం జరగాలని కోరుతూ అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కొలనుకొండ శివాజీ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు జల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో అరకు కాఫీ స్టాల్స్‌ను సందర్శించిన ఎంపి కేశినేని శివనాథ్




**అంకుశం ప్రతినిధిఢిల్లీ : మార్చి 25** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పార్లమెంట్ లో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఎపి గిరిజన సహకార సంఘం ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్ ను మంగళవారం సందర్శించారు. అరకు కాఫీ తాగటంతో పాటు అరకు బ్రాండ్ కాఫీ ప్యాకెట్ ను కొనుగోలు చేశారు. అలాగే కాఫీ స్టాల్స్ సిబ్బంది తో కాసేపు మాట్లాడి అరకు కాఫీ కి దక్కుతున్న ఆదరణ గురించి అడిగి తెలుకున్నారు. అరకు కాఫీ బ్రాండ్‌ను ప్రోత్సహించేందుకు పార్లమెంట్ లో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటుకు చొరవ చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, పార్లమెంట్ లో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లాకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదములు తెలిపారు. పార్లమెంట్ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రదేశంలో అరకు కాఫీ అందుబాటులోకి రావడం గిరిజన సమాజానికి లభించిన గొప్ప గౌరవమన్నారు. అరకులోయ గిరిజనులు ఎంతో శ్రమించి ఉత్పత్తి చేసే అరకు కాఫీ రుచి దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుస్తున్నందుకు చాలా ఆనందంగా వుందన్నారు.

## వచ్చే నెల మొదటి వారంలోనే మెగా డీఎస్సీ

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

**గుంటూరు :** చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ౦అః కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజనీలా అబద్దాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజినీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళు ్గా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు.

## పకడ్బందీగా ఎస్సీ ఎస్టీ

# అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి ....

**జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ,మార్చి 25:-** శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పుట్టపర్తి డిఎస్ పి విజయకుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కమిటీ కన్వీనర్ శివ రంగ ప్రసాద్, డి ఆర్ డి ఎ పిడి నరసయ్య, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ, కమిటీ సభ్యులు వీర నారాయణ, శ్రీనివాస్ నాయక్, ఉమా శంకర్, కృష్ణమూర్తి రామాంజనప్ప , తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పౌర హక్కుల పరిరక్షణ మరియు అత్యాచారం నిరోధక చట్టం యొక్క అమలుపై సమీక్షించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై అధికారులు నిర్లక్ష్యం వీడాలని ప్రతి 3 నెలలకు ఒకసారి అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం వివరాలను ఆయా శాఖ అధికారుల ద్వారా జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మానిటరీ రిలీఫ్ ఈ సంవత్సరానికి రూ.4 కోట్ల 35 లక్షలు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల 41 లక్షలు సంబంధిత వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యిందని మిగిలిన పైకం కూడా వారం రోజుల్లో బాధితుల ఖాతాల్లోకి జమ కానున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ స్థితిగతులను తెలుసుకొని భూమి తగాదాల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న పోలీసు కేసులు సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎస్పీ విజయకుమార్ మాట్లాడుతూ గౌరవ ఎస్ పి ఆధ్వర్యంలో వీలైనంతగా ఎస్సీ ఎస్టీ కేసులను వేగవంతం చేయడం జరుగుతుందని, అలాగే ఎస్సీ ఎస్టీ చట్టంపై కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమావేశంలో తెలిపారు. డి ఆర్ డి ఎ నరసయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలను కూడా సమావేశంలో తెలియజేయాలని కోరారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రిలీఫ్ పై కం ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి విడుదల అయిన వెంటనే ఎఫ్ ఎం ఎస్ ద్వారా బాధితుల ఖాతాల్లోకి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అలాగే అదనపు రిలీఫ్ గురించి అత్యాచారం మరియు హత్య కేసులలో వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బాధితుల కేసులకు కౌంటర్ కేసులో వేయడాన్ని ప్రోత్సహించ రాదని జాయింట్ కలెక్టర్ సూచించారు.





## మూల కారణం అన్వేషించనప్పుడే

# సమస్యకు పరిష్కారం లభిస్తుంది

**ఎమ్మెల్యే నల్లమిల్లి.**

**పూర్తి వివరాలు తెలిసే వరకు వదంతులు నమ్మకండి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రతి ఇంటి నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించలి..దాని బట్టి ముందుకు వెళ్ళాలి. 3 నెలల తరవాత కూడా ఇప్పుడు టెస్టుల చేసిన వారికి మళ్ళీ చేస్తే కానీ క్యాన్సర్ నిర్ధారణ అవ్వదు. పూణే నుండి సైంటిస్ట్ లు జల కాలుష్యం,వాయు కాలుష్యం సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తారు. రాత్రి సమయంలో పోలీయూటెడ్ గ్యాస్ వదలడం వల్ల రైతుల పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు అంటున్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారు. డోర్ టూ డోర్ విచారణ చెయ్యాలి... అనుమానం ఉన్న వారిని మాత్రమే కాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి IAS ప్రెస్ మీట్లో చెప్పిన వివరాలు ప్రకారం జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా నిర్ధారణ పరీక్షలు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ నుంచి ప్రొఫెసర్స్ బృందం సర్వే నిర్వహిస్తుంది. గత కొద్దిరోజులుగా క్యాన్సర్ ఈ గ్రామంలో కేసులు ఎక్కువ అవుతున్నాయి అని ప్రజల ఆందోళనలో ఉన్నారు.. ఐదు రోజుల క్రితం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బలబద్రపురం గ్రామం గురించి అసెంబ్లీ ప్రస్తావించారు.ప్రభుత్వం తరపున అధికారులు స్పందించారు. డోర్ టు డోర్ సర్వే లైన్స్ చేయడం జరిగింది. క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని గుర్తించారు. క్యాన్సర్ తో చనిపోయిన వాళ్ళు క్యాన్సర్ సింటమ్స్ ఉన్నవాళ్లను గుర్తించం. 15 మందికి క్యాన్సర్ ట్రీట్మెంట్ జరుగుతుంది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేషనల్ క్యాన్సర్ యావరేజ్ ప్రకారంప్రతి 10,000 మందిలో 30 మందికి క్యాన్సర్ పాజిటివ్ సాధారణంగా వస్తుంది. 19 మంది ఇప్పటి వరకు క్యాన్సర్ తో ట్రీట్మెంట్ చేయించుకుంటున్న వారిగా గుర్తించాం త్రోట్ క్యాన్సర్... స్కీన్ క్యాన్సర్...రొమ్ము క్యాన్సర్ బ్రెయిన్ క్యాన్సర్ ఇలా వివిధ రకాల క్యాన్సర్లు ఈ గ్రామంలో నమోదయ్యా... బ్రెస్ట్..క్యాన్సర్.. సర్వేకల్ క్యాన్సర్... వ్యాక్సినేషన్ కూడా స్టార్ట్ చేసాం. 33 టీమ్స్ గ్రామంలో ఫామ్ చేశాం...38 కేసులను అనుమానిత కేసులుగా నమోదు చేశాం.... హెూలీ బాబా క్యాన్సర్ రీసెర్చ్ టీం కూడా ఇక్కడే ఉంది అవసరమైతే వారి సహాయం కూడా తీసుకుంటాం.. 36 కుటుంబాల్లో క్యాన్సర్ డెత్స్ జరిగింది... వివరాలు సేకరిస్తున్నాం... ICMR లెక్కల ప్రకారం 8 మంది బ్రాస్ట్ కాన్సర్ నిర్ధారణ జరిగిందని తెలిపారు.





## స మ స్త మానవాళికి
## అద్భుత సాధనం -చైతన్య క్రియా ధ్యానం.

**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 25:** సెల్‌ఫోన్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని, ధ్యానంతో ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుకోవాలని ప్రముఖ ఉపాధ్యాయురాలు తుమ్మూరి దీప్తి సూచించారు. విజయవాడ పోరంకి ఎన్ ఆర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులకు దీప్తి వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇచ్చారు. మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, దృష్టిని మరలించేవాటికి దూరంగా ఉండాలని ఉద్బోధించారు. మొబైల్ ఫోన్స్‌తో ఎదురయ్యే దుష్ప్రభావాలను, దుష్పరిణామాలను దీప్తి వివరించారు. సెల్ ఫోన్స్‌ను ఎక్కువగా వాడితే మానసిక ఒత్తిడి, ఏకాగ్రత తగ్గుదల, జ్ఞాపకశక్తి మందగిస్తాయని చెప్పారు. చదువుతోపాటు మనసు లగ్నం చేసుకునేందుకు సూపర్ బ్రెయిన్ యోగా, బ్రీతింగ్ వ్యాయామం, చైతన్య క్రియా ధ్యానం చేయాలని, ఇలా చేస్తే అద్భుత ఫలితాలు ఉంటాయని దీప్తి చెప్పారు. ఇవన్నీ తిరుపతిలోని ఆలిండియా యోగ విద్య ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్స్ ట్రస్ట్ అధ్యక్షుడు మౌంట్ కైలాష్ గారి దగ్గర నేర్చుకున్నట్టు దీప్తి తెలిపారు. ఈ కార్య క్రమానికి ఎన్ ఆర్ పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, హిందీ అధ్యాపకులు పూర్ణచంద్ర రావు, కరాటే బ్రహ్మానందం హాజరయ్యారు. శ్రీమతి దీప్తి చెప్పిన సాధనలు ప్రస్తుత తరానికే కాదు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం అని వీరందరూ చెప్పారు.



## సమాచార హక్కు
## చట్టంపై శిక్షణా కార్యక్రమం



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 25 :** ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా (IYC) మరియు సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించాలనే నినాదంలో నెలవారీ కార్యక్రమాలను నిర్దేశించగా, దీనిని పురస్కరించుకొని రాయలసీమ కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీలో మంగళవారం సమాచార హక్కు చట్టంపైన సహకార శాఖ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం సమాచారహక్కు పరిరక్షణ సంఘం, అనంతపురం వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ అరుణ కుమారి, సమాచారహక్కు పరిరక్షణ చట్టము అనంతపురం జిల్లా అధ్యక్షులు ఏ.హెూన్నూరప్ప, ఉపాధ్యక్షులు రామలింగయ్య మరియు సహకార సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు.

## బి.టి. రోడ్ నిర్మాణానికి శంకస్థాపన చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

**పైన గ్రామ ప్రజల చిరకాల కోరికు ఎమ్మెల్యే శ్రీకారం.**

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** పెదపూడి మండలం పైనలో 75 లక్షల రూపాయలతో పైన నుండి మెళ్ళురు వరకు బి.టి. రోడ్ నిర్మాణానికి శంకస్థాపన చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం %చీణూ% నాయకులు, పెదపూడి మండల %చీణూ% నాయకులు, పైన గ్రామ %చీణూ% నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తెలుగు మహిళలు, మహిళలు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.10.11 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 25:** మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి చెందిన శ్రీ గౌరవ్ ఐరెన్ అనే భక్తుడు మంగళవారం శ్రీవేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్టుకు రూ.10,11,111/- విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ కు కృతజ్ఞతలు
## తెలిపిన నూతనమార్కెట్ కమిటీ కార్యవర్గం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** మండపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం సభ్యులు మంగళవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళను వారంతా దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణ, వైస్ చైర్మన్ గా మోటుపల్లి బాపిరాజు, డైరెక్టర్ లుగా చిర్ల రామచంద్రారెడ్డి, చోడె పాపారావు, బొబ్బా సుకన్య, ఒబిలినేని మున్ని ప్రియాంక, బోణం సత్యవేణి, పిల్లా లోకపావణి, మేడింటి సూర్యప్రకాశరావు, రాయి వీర్రాజు, నామాల చంద్రకళ, ఆంద్ర దేవి, మాసగిరి బుల్లెమ్మ, మత్తాల మధుసూధనరావు, పెందుర్తి రామలక్ష్మి లను నియమించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ, వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు, శెట్టిబలిజ సంఘం నాయకులు, తదితర్లు పాల్గొన్నారు.

## ధర్మవరం లో చిన జీయర్
## స్వామి శిష్య బృందానికి ఘన స్వాగతం!

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 25:** ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ చిన జీయర్ స్వామి జీ శిష్య బృందానికి ధర్మవరం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్యాత్మిక విభాగం దేవతా కృష్ణ మూర్తి, కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు, వాసవిమహిళా మండలి మహిళలు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ధర్మవరం శాంతికి నిలయం కావాలని ఇక్కడికి విచ్చేసిన శ్రీ చిన జీయర్ స్వామిజీ శిష్య బృందం ఆశీర్వాదములు అందించారు. అందరూ జై శ్రీ మన్నారాయణుని ప్రతి నిత్యం సేవించి తరించాలని కోరారు.



## హిందీ పండిత్ పడాల పదవి విరమణ
## సందర్బంగా వారిని సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** డా" బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వం జూనియర్ కళాశాల లో హిందీ పండిత్ పడాల సత్యనారాయణ రెడ్డి మార్చి 31వ తేదీన పదవి విరమణ సందర్భంగా పడాల సత్యనారాయణరెడ్డి దంపతులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,పందలపాక గ్రామ NDA నాయకులు, రాయవరం గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, యితర సిబ్బంది పాల్గొన్నారు.



## మండలం లో కార్యకర్తల కుటుంబ
## సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో పలువురిని పరామర్శించిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. సత్తి కనకారెడ్డి (ఎంపీటీసీ) ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్నారు. వారి కుటుంబ సభ్యులను, సత్తి వెంకట రెడ్డి భార్య వెంకయ్యమ్మ గుండెకి స్టంట్ వేసారు. వారి కుటుంబ సభ్యులను, సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు) ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వీరి వెంట సత్తి గంగిరెడ్డి , సత్తి సుదర్శన్ రెడ్డి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతి రైతును ఆదుకుంటుంది





**గాలి, వానలకు దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన శ్రీరామ్**

**3.53లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 25:** అకాల వర్షం, వడగండ్ల వానకు పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం రాత్రి తాడిమర్రి మండలంలో వడగండ్లు, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. దాడితోట పంచాయతీలోని దాడితోట, తురకవారిపల్లి, నాయనపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంట నష్టపోయిన రైతులను కలుసుకొని దెబ్బతిన్న పంటల్ని పరిశీలించారు. 252 ఎకరాల్లో అరటి, 2ఎకరాల్లో తమలపాకు, 5ఎకరాల్లో దానిమ్మ తోటలు దెబ్బతిన్నాయని తెలుసుకున్నారు. మొత్తం 120మంది రైతులకు నష్టం వాటల్లినట్టు అధికారులు చెప్పారు. ఇందులో పెద్ద వీరనారప్ప 4ఎకరాల్లో అరటి పంట సాగు చేయగా.. ఆదివారం నుంచి కోతలు చేయాల్సి ఉందన్నారు. మొత్తం 50టన్నుల దిగుబడి రాగా.. టన్ను 16వేల చొప్పు కొనుగోలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఇంతలోనే వడగండ్ల వర్షానికి పంట దెబ్బతిందని వీరనారప్ప కన్నీరు పెట్టుకున్నారు. అలాగే నాగమునెమ్మ 3ఎకరాలు కౌలుకు తీసుకుని పంట సాగు చేయగా.. వడగండ్ల వర్షానికి పంట మొత్తం పోయిందని శ్రీరామ్ వద్ద కన్నీరు పెట్టుకుంది. బాధిత రైతులను శ్రీరామ్ ఓదార్చారు. ఎవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్ల వానకు చేతికొచ్చిన పంటలు దెబ్బతినడం చాలా బాధాకరమన్నారు. ఏ రైతును కదిలించినా కన్నీరు వస్తోందన్నారు. ఈ పంట నష్టంపై ఇప్పటికే రెవెన్యూ, హార్టీకల్చర్ అధికారులు అంచనాలు వేస్తున్నారన్నారు. ఇందులో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా నివేదికలను పంపాలని అధికారులను కోరారు. కచ్చితంగా బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకుంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు...

**ముగ్గురికి 3.53లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**

వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి మండలం దాడితోటలో పంట నష్టాన్ని చూసేందుకు వెళ్లిన సమయంలో ముగ్గురికి ఈ చెక్కులు అందించారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన మల్లేసుకు 25వేలు, చిన్నచిగుల్లరేవు గ్రామానికి చెందిన వీరారెడ్డికి 45వేలు, తాడిమర్రి గ్రామానికి చెందిన చింతమ్మకి 2.82లక్షల చొప్పున మొత్తం 3లక్షల 53వేల రూపాయలు సాయం అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంత సాయం చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్య శ్రీ వర్తించని వారికి.. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నారని చెప్పారు...

# ఆ హత్యాయత్నం వెనుక ప్రకాష్ రెడ్డి పాత్ర ఉంది





**ప్రైవేటు ఆసుపత్రిలో మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత**

**రాజకీయ, భూ తగాదాలే ఈ హత్యాయత్నానికి కారణం**

**ప్రకాష్ రెడ్డి అండ లేకుండా ఇంత ధైర్యంగా ఇది చేయలేరన్న సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 25:** అనంతపురం నగర సమీపంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం వెనుక.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హస్తం ఉండొచ్చని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిస్సా కాలనీలో గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై సోమవారం మధ్యాహ్నం హత్యాయత్నం జరిగింది. బాధితుడు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత అతన్ని పరామర్శించారు. దాడి వెనుక ఉన్న ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి మోహన్ రెడ్డి తమ పార్టీలోకి వచ్చారని.. దానిని మనసులో పెట్టుకుని దాడి చేసినట్లు తెలుస్తోందని సునీత అన్నారు. ఒక భూమి వ్యవహారంలో సుధాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డిలు దౌర్జన్యంగా వ్యవహరిస్తుండగా.. బాధితుల పక్షాన మోహన్ రెడ్డి నిలబడ్డారన్నారు. అప్పుడే నిన్ను చంపేస్తామంటూ వైసీపీ నాయకులు అన్నట్లు బాధితుడు చెప్పాడన్నారు. ఈ దాడి వెనుక గాండ్లపర్తి కొత్తపల్లి సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అయితే ప్రకాష్ రెడ్డి అండ లేకుండా ఇది జరిగే అవకాశం లేదని.. ఎమ్మెల్యే సునీత అన్నారు. మేము కూడా ప్రతి దాడులతోనే సమాధానం చెప్పవచ్చని కానీ.. అది మంచి పద్ధతి కాదని మౌనంగా ఉంటున్నట్లు చెప్పారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అప్పుడే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

## చంద్రబాబు ప్రభుత్వం లో ఇంత అన్యాయమా?

**స్టోర్లకు వచ్చే సరుకులు తక్కువతూకం వస్తున్నాయి.**

**ఆదుకోవాలని తాసిల్దార్ కు స్టోర్ డీలర్లు వినతి.**




**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 25:** మార్కెట్ యార్డ్ లోని ప్రభుత్వ సరుకుల సరఫరా గోడౌన్ నుంచి స్టోర్ డీలర్లకు వచ్చే సరుకులు లలో తక్కువ తూకంతో వస్తున్నాయని, ప్రజలతో తాము ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలుపుతూ ఎమ్మార్వో నటరాజుకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ పంచాయతీలోని స్టోర్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత ప్రభుత్వములో బఫర్ స్టాక్ సమస్య గురించి డీలర్లు ప్రతి ఒక్క షాపులో 15 క్వింటాళ్లు నాలుగు క్వింటాళ్లు తక్కువ రావడంతో తూకములు కూడా పెద్ద ఒక ప్యాకెట్ నందు ఐదు కేజీలు లేదా నాలుగు కేజీలు తక్కువ రావడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో బియ్యం పంపిణీ చేయాలంటే తగినంత స్టాకు రావడం లేదని, హమాలీల సమస్య గూర్చి కూడా విన్నవించడం జరిగిందన్నారు. ప్రతి డీలర్ షాపుకు వెయ్యి రూపాయలు ఇస్తేనే హమాలీలు బియ్యమును దింపుతామంట ఉన్నారని తెలిపారు. ఇలా అయితే ప్రజలకు మేము ఏ విధంగా సరుకులను అందజేయగలమని వారు తెలిపారు. కావున అధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తూ, సరుకులలో తక్కువ ధూపం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, విజయ సారథి, రామ్మోహన్ రెడ్డి, రవి, విజయ్, సుధాకర్, రాఘవరెడ్డి, నారాయణస్వామి, నాగానంద ,రామకృష్ణ తోపాటు అధిక సంఖ్యలో డీలర్లు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్లతో పెరిగిన చేనేత వస్త్రాల అమ్మకాలు







**- త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు**

**- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**(అంకుశం, విజయవాడ, మార్చి 25):** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తు -న్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి, ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు తదితరులు పాల్గొన్నారు.


## బాలిక విద్యను ప్రోత్సహించాలి :

**టిడి జనార్ధన్ ను కోరిన నల్లాని రాజేశ్వరి**



**అంకుశం న్యూస్అనంతపురము, మార్చి 25 :**దేశ సమగ్రాభివృద్ధి కోసం బాలికావిద్యను ప్రోత్సహించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి కోరారు. మంగళవారం అనంతపురం నగరానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి స్వగృహంలో టిడి జనార్ధన్ ను కలిసిన నల్లాని ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్యకు ప్రోత్సాహం, మహిళా సాధికారత సాధన కోసం తాను నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆమె ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడం అభినందనీయమన్నారు. అభివృద్ధి స్థిరీకరణకు ప్రభుత్వం, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు కలిసి కృషి సాగించేలా తగిన చొరవ చూపాలని ఆమె కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరి సర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**- మార్చి 26న అంకురార్పణ**

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 25 :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

**ఆలయానికి పరదాలు విరాళం :**

శ్రీ కోదండరామాలయానికి మంగళవారం హైదరాబాదుకు చెందిన శ్రీమతి ప్రసన్నరెడ్డి అనే భక్తురాలు మూడు పరదాలు, నాలుగు కురాళాలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకరన్, ప్రధాన అర్చకులు ఎపి.ఆనందకుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మార్చి 26న అంకురార్పణ :**

శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలకు మార్చి 26వ తేదీ రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు ఘనంగా అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, మేదిని పూజ, మృత్సంగ్రహణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

27-03-2025 ఉదయం - ధ్వజారోహణం (ఉదయం 9.15 నుండి 9.30 గంటల వరకు) రాత్రి - పెద్దశేష వాహనం
28-03-2025ఉదయం - చిన్నశేష వాహనంరాత్రి - హంస వాహనం
29-03-2025ఉదయం - సింహ వాహనం రాత్రి - ముత్యపుపందిరి వాహనం.30-03-2025ఉదయం - కల్పవృక్ష వాహనం రాత్రి - సర్వభూపాలవాహనం31-03-2025ఉదయం - పల్లకీ ఉత్సవం రాత్రి - గరుడ వాహనం
01-04-2025ఉదయం - హనుమంత వాహనం
రాత్రి - గజ వాహనం
02-04-2025 ఉదయం - సూర్యప్రభ వాహనం
రాత్రి - చంద్రప్రభ వాహనం
03-04-2025 ఉదయం - రథోత్సవం రాత్రి - అశ్వవాహనం
04-04-2025 ఉదయం - చక్రస్నానం రాత్రి - ధ్వజావరోహణంవాహన సేవలు ప్రతిరోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8:30 గంటల వరకు నిర్వహిస్తారు.

## మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 25:** బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్ని, అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి, మండలం అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్ళాలని కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, జడ్పీటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు, సర్పంచులు,ముఖ్య నాయకులు పాల్గోన్నారు.